Reg. No. 1118. విడివత్రికలధరా

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Monday, 1-3-43 No. 292

ఆంధ్రదేశంలో ప్రార్థనలు

—(*)—

బల్లారి జిల్లాబోర్డు సమావేశం వాయిదా

(మా విలేకరులవద్దనుండి)

బల్లారి, ఫిబ్రవరి 27:—

నేటిదినము బల్లారి జిల్లాబోర్డు సమావేశం డా॥ ఆర్. నాగన్నగౌడుగారి అధ్యక్షతనిలో జరిగినది. గాంధిగారి ఆరోగ్యస్థితిగూర్చి ఆందోళన తెలుపుచు భారతప్రజలు ఏకగ్రీవంగ తెలిపిన కోరికను ఇండియా ప్రభుత్వమువారు బ్రిటిషు ప్రభుత్వమువారు నిరాకరించినందులకు ఆశ్చర్యం ప్రకటించుచు, సమావేశం ఆనాటికి వాయిదావేయవలెనను తీర్మానాన్ని పి. వంకటసుబ్బారావుగారు ప్రవేశపెట్టిరి. పి. లోకిరెడ్డిగారు బలపరచిరి. తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

విజ్ఞప్తులు

గాంధిమహాత్ముని విడువలకోరుచు ఈ క్రింది సంస్థలు రాజప్రతినిధికి విజ్ఞప్తులు పంపినవి- అ. భా. మహిళా రాష్ట్ర కాంగ్రెస్, ఆరోగ్యనివర్తకులు, ఒంగోలునుండి పట్టణ పౌరసంఘము, 2 తాలూకా కమ్యునిస్టులు, విద్యార్థిసంఘము, ఆర్యవైశ్యసంఘములు, సత్తెనపల్లినుండి వైద్యసంఘం వర్తకసంఘం మహమ్మదీయసంఘం, కమ్యునిస్టులసంఘం, యువకులసంఘం, మహిళాసంఘం, పౌరసంఘములు, ముంగండ కమ్యునిస్టు సంఘం, నందిగామ తాలూకా కమ్యునిస్టు, వైకు మహిళాసంఘాలు.

మహాత్ముని ఆరోగ్యానికై చామర్లకోట బోడపాడు, తురిమెళ్ల, యిల్లంపేట, పాలపర్రు, సత్తెనపల్లి, ఆచవాని, కడప, రాజంపేట, యిల్లంపేట, పెనగలూరు గ్రామాలలో శైవప్రార్థనలు జరుపబడెను.

ఆంధ్ర వార్తారచయితుల మహాసభ

బందరు, ఫిబ్రవరి 26:—

మహాత్మా గాంధిగారి ఉపవాస దీక్ష నేత యేర్పడిన పరిస్థితులనుబట్టి, బందరులో మార్చియందు జరుపబడునని యేర్పాటు చేయబడిన ఆంధ్ర వార్తా రచయితుల మహాసభ, నిల్పివేయబడినది.

సర్. ఎస్. రాధాకృష్ణన్ ఆరోగ్యం

కలకత్తా, ఫిబ్రవరి 28:—

సర్. ఎస్. రాధాకృష్ణన్ గారి ఆరోగ్యము అభివృద్ధి యగుచున్నట్లు తెలియుచున్నది.

ఎన్. ఆర్. సర్కారుగారు

కలకత్తా, ఫిబ్రవరి 28:—

ఇండియా ప్రభుత్వములో వాణిజ్య సభ్యుడుగా నుండిన ఎన్. ఆర్. సర్కారుగారు నేడు ఢిల్లీనుండి యిచ్చటికి వచ్చిరి. ఆయనకు స్వాగత మొసంగ స్టేషనుకు వచ్చిన వారిలో ప్రధాని ఫజుల్ హక్కు, డా॥ శ్యామప్రసాద ముఖర్జీ, కిరణ శంకరరాయ్, సర్. శ్రీనివాసశర్మ, డి. ఎన్. సేన్. ఎమ్. ఎల్. ఏ, మున్నగువారుండిరి.

కాశీలో ప్రార్థనలు

—(:)—

సర్ విజయరాగారి ఏర్పాటులు

కాశి, మార్చి 1:—

విజయనగరము మహారాజకుమార్ సర్ విజయరామ ఆనందగజపతిగారు కాశీనుండి సెక్రటేరియట్ తంతివార్తను పంపిరి.

ఎల్లుండి వుదయమున 8 గంటలకు గాంధి మహాత్ముడు పూనాలో నిరాహారదీక్షను వదలును. గనుక ఆ సమయమున కాశీలో మా కోటలోవున్న శివాలయములోను, కాళికాదేవి ఆలయములోను మిక్కిలి పెద్దయెత్తున జపహోమ అర్చనాదులను జరుపుటకు నేను యేర్పాటుచేసితిని. ఆనాడు వుదయమున 8 గంటలు మొదలు 10 గంటల వరకును పవిత్రములైన యీ కార్యములన్నియును జరుగును. వీటిని మనుటకు అన్ని మతములవారును కూడా రావలెనని నేను మనఃపూర్వకముగా కోరుచున్నాను. హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు, పార్సీలు మొదలైన అన్ని మతములవారికిని ఘనమైన స్వాగతము నిచ్చుటకు నేను సిద్ధముగా నున్నాను. వీరందరును సౌఖ్యముగా నివసించుటకు బసలు కూడా యేర్పాటు చేయబడెను.

2000 మంది బీరసాదల కన్నదానము

భగవత్ కైంకర్యమునకు సంబంధించిన పవిత్రకార్యము లన్నియును ముగిసిన పిదప దరిద్రనారాయణులకు అనగా నీరసాదల కందరికిని అన్నదానముకూడా చేయబడును. 2000 మంది దరిద్రనారాయణులకు చీట్లు యివ్వబడును. వీటిని బడియాగోరువారు రేపు 2 వ తేదీ మంగళవారమునాడు మా కోట గుమ్మమువద్దకు వచ్చి వీటిని బడయవలెను. 3 వ తేదీ బుధవారమునాడు సగవదారాధనము హోమము అన్నదానము మొదలైనవన్నియును జరుగును.

ఆనేగారి సామాను కింద పారవేశారు

నాగపూరు స్టేషనువద్ద జరిగిన సంఘటన

నాగపూరు, ఫిబ్రవరి 27:—

రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన శ్రీ యం. యస్. ఆనేగారు నాగపూరునుంచి పూనా వెళ్లేటప్పుడు నాగపూరు స్టేషనులో జరిగిన సంఘటన యిది:—శ్రీ ఆనేగారి కోసం కెకండుక్లాసుబండిలో ముందుగా రిజర్వు చేయబడిన జాగాలో నలుగురు సోల్జరులు వచ్చి కేటాయించుకొనున్నారు. శ్రీ ఆనేగారు వచ్చి బండిలో కెక్కబోయేటప్పుడు సోల్జరులు ఆనేగారి సామానును తీసి మార్గంగా కింద పారవేశారు. అంతటితో ఆగక, ఆనేగారిని బండిలోనుంచి గెంటివేయుటానికి ప్రయత్నించారు. శ్రీ ఆనేగారూ, వారి మిత్రులూ, రైల్వే ఉద్యోగులూ, పోలీసువారూ ఇంతమందీ కలిసి ఎంత చెప్పినా సోల్జరులు ఆ తావు వదలిపెట్టిపోలేదు. చివరకు శ్రీ ఆనేగారిని మరోపెట్టెలో కూచోబెట్టవలసి వచ్చింది.



ప్రజల ఆందోళన

—(:)—

దేవదాసుగాంధిగారి కృతజ్ఞతా ప్రకటన

పూనా, ఫిబ్రవరి 28:—

గాంధిమహాత్ముని ఆఖరు కుమారుడు దేవదాసుగాంధిగారు నిన్న నిటుల నొక ప్రకటన చేసిరి.

"మాతండ్రిగారి శరీరస్థితిని తెలియగోరుచు ఇండియాలో అన్ని రాష్ట్రములనుండియును పలువురు నాకు వుత్తరములనువ్రాసిరి. కొందరు తంతివార్తలను పంపిరి. కొందరు ట్రంకు టెలిఫోనులో మాటలాడిరి. విదేశములనుండికూడా కొందరు తంతివార్తలను పంపిరి. మా తండ్రిగారి నిరాహారదీక్ష మరి మూడురోజులలో ముగియును గనుక నేను తంతివార్తలు మిక్కిలి అధికముగా వచ్చినవి. మాతండ్రిగారి ఆరోగ్యమును గురించి వారియెడల కందరికిని అత్యధికమైన ఆందోళనము కలిగినదని వీటివలన స్పష్టమగుచున్నది. నిరంతరమును మా తండ్రిగారి చెంతనేయుండి కనిపెడుచున్న డాక్టరులకును మాతండ్రిగారికి సదా పరిచర్య చేయుచున్న వారికిని వీరిలో కొందరు కొన్ని సూచనలను కూడా చేసిరి. ఈ ఆందోళనములో మాతో పాటు పూర్తిగా పాల్గొనుచున్న వారికందరికిని నేను మాకుటుంబములవారిపక్షమున మనఃపూర్వకముగా కృతజ్ఞతను తెలుపుచున్నాను. ఆగాఖాను మందిరములోనున్న డాక్టరులు మొదలైనవారందరును కూడా వీరికి కృతజ్ఞతను తెలుపుచున్నారు. మాతండ్రిగారి శరీరస్థితిని ప్రజలందరును సరిగా తెలుసుకొనుటకు ప్రతిరోజునను యిక్కడనున్న ఆరుగురు డాక్టరులును కలసి బొంబాయి దొరతనమువారికి తంతివార్తలను పంపుచున్నారు. దొరతనమువారు వాటిని ప్రకటించుచునే యున్నారు.

శాంతచిత్తముతో భగవంతుని ధ్యానించుచున్నారు

మాతండ్రిగారికి రోజు రోజుకు నీరసము అధికమగుచునే వున్నది. ఇది సహజమే. మాతండ్రిగారు శాంతముగను శ్రద్ధతో నిరంతరమును మనఃపూర్వకముగా భగవంతుని ధ్యానించుటలోనే కాలమంతయును గడుపుచున్నారు.

కోట్లకొలదిప్రజల ప్రార్థనలు

పరమకరుణానిధియైన భగవంతుడు పరిపూర్ణానుగ్రహముతో మాతండ్రిగారి నిరాహారదీక్ష నిరపాయకరముగా పూర్తియగునట్లు కటాక్షించునుగాక అని యిండియా బ్రిటను అమెరికా మొదలైన దేశములలో కోట్లకొలది ప్రజలు ప్రతిదినమును ప్రార్థనలను చేయుచున్నారు. పిలితోపాటు నేనుగూడ మనఃపూర్వకముగా సర్వేశ్వరుని ప్రార్థించుచునే యున్నాను.

ప్రేక్షకులకు విజ్ఞప్తి

మా తండ్రిగారిని చూచుటకు ప్రతిదినము మిక్కిలి హెచ్చుమంది వచ్చుచున్నారు. వీరు 1, 2 నిముషములకంటె హెచ్చుగా మాతండ్రిగారితో మాటలాడుటకు డాక్టరులు అనుమతి నిచ్చుటలేదు గాని నక్కరొక్కరితోను కనీసము 1 నిముషము సేపు మాట్లాడినను కూడ మా తండ్రిగారికి యిప్పటి నీరసస్థితిలో అధికమైన అలసట కలుగుట నిశ్చయము. గనుక మా తండ్రిగారి కట్టి అలసటను కలిగించవలదని నేను వీరినందరిని వేడుకుంటున్నాను.

రసప్రాశనచేసిన వెంటనే ఆందోళన తొలగదు

మాతండ్రిగారు మార్చి నెల 3 వ తేదీ బుధవారమునాడు వుదయమున 8 గం॥కు రసప్రాశన చేస్తారుగాని అంతటితోనే వారిఆరోగ్యమునుగురించిన ఆందోళనము తొలగదు. దీనిని నమలిపిస్తుట కొన్నిరోజులవరకును కూడా ప్రజలందరికిని అధికమైన ఆందోళనము కలుగుచునే యుండును." (అ. ప్రె.)

దక్కా బహిరంగసభ

ఢాకా, ఫిబ్రవరి 27:—

వేరువేరు సంఘములవారు కలసి నేడు ఢాక్కాలో బహిరంగసభను జరిపిరి. "ఇండియాలో వెంటనే జాతీయ ప్రభుత్వము నేర్పరచుటకుగాను సమాధానము కుదరవలెను గనుక గాంధిమహాత్ముని వెంటనే విడిచి పెట్టవలెను లేకుండా వదలవలెనని యీసభవారు దొరతనమువారిని కోరుచున్నారు" అనే తీర్మానము యీసభలో ఆమోదించబడెను.

గాంధిజీ ఆరోగ్యస్థితి

—(:)—

చురుకుగా ఉన్నారని డాక్టరుల ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 28:—

బొంబాయి దొరతనమువారికి పూనానుండి మామూలుప్రకారము ఆరుగురు డాక్టరులను సంతకములుచేసి నేటి మధ్యాహ్నం వరకును మహాత్ముని శరీరస్థితిని గురించి యిటుల తంతివార్తను పంపిరి.

"నేను గాంధిగారి శరీరస్థితిలో అభివృద్ధి కనబడినది. గాంధిగారు చాలా ఉల్లాసముగాను, చురుకుగాను వున్నారు."

మరి రెండురోజులతో దీక్షముగియును

పూనా, ఫిబ్రవరి 28:—

మహాత్ముని 21 రోజుల నిరాహారదీక్షలో 18 రోజులు గడచినవి. నేడు 19వ రోజు. నేడు మహాత్మునకు వికారము పూర్తిగా తగ్గినది. మహాత్ముడు నేడు నీరసముగానే వున్నాడు. 18 రోజులనుండి ఆహారము తినకుండా వున్న వానికి నీరసముగానుండుట సహజమే గాని మహాత్ముడు నేడు చాలా ఆరోగ్యముగాను ఖుషాసాగాను వున్నాడు. నిన్నను కలిగిన ఉదాసీనభావము నేడు తొలగిపోయినది. మంచి నీళ్ళను మిక్కిలి సులువుగానే త్రాగగలిగాడు. నేడు కూడా నీళ్లను విస్తారముగానే త్రాగెను. మరి 2 రోజులతో దీక్ష పూర్తి అవుతుంది.

సి. రాజగోపాలాచారిగారు

సి. రాజగోపాలాచారిగారు నేడు మరల మహాత్ముని చూచిరి. నేటి మహాత్ముని స్థితిని గురించి సి. ఆర్. గారితులు తెలిపిరి. గత ఆదివారమునాడు మహాత్మునకు ప్రాణాపాయస్థితి కలిగింది. భగవదనుగ్రహమువలన ఆ గండము గడిచింది. అప్పటినుండియును మహాత్మునిలో దిన దినాభివృద్ధి కనబడుతున్నది. ఈనెల 21 వ తేదీకి చరిత్రలోను నేటివరకును మహాత్మునిలో కనబడిన వుల్లాసముకంటె మిక్కిలి అధికమైన ఉల్లాసము నేడు కనబడినదని డాక్టరులు తెలిపిరి.

క్షురకర్మ

నేడు మహాత్ముడు క్షురకర్మచేయించుకున్నాడు. చాలా ఖుషాసాగా వున్నాడు. మహాత్ముని చూచుటకు వచ్చినవారిలో వకరు మహాత్ముడు జపముచేసుకొనుటకు వక తులసిపూసలతావళము నిచ్చిరి. అది మహాత్ముని మంచము కోడునకు తగిలించబడియుండెను. జపముచేయునపుడు మహాత్ముడు దానినుపయోగించును. మహాత్ముని మంచము పిూద నొక ఇంగ్లీషు పుస్తకముగూడ నుండెను. అది కొంచెము పెద్దదిగానేయుండెను.

సందర్శనాలు

నేడు మిక్కిలి హెచ్చుమంది ప్రేక్షకులు మహాత్ముని చూచిరి. వీరిలో మహాత్ముని ముఖ్య స్నేహితులు బంధువులు మొదలైనవారే చాల హెచ్చుగానుండిరి. వీరిలో ప్రతివ్యక్తితోను మహాత్ముడు వకనిముషము సేపు మాటలాడెను. చాలమంది స్త్రీలు పసిబిడ్డలనుకూడా తీసుకొనివచ్చిరి. చాలామంది బిడ్డలుకూడా తమ తలిదండ్రులవెంట వచ్చిరి. మహాత్ముడు బిడ్డలతో రెండు నిముషములసేపు ఖుషాసాగా మాటలాడెను.

3 వ తేది అనంతరం సందర్శనాలు

మహాత్ముడు యీనెల 3 వ తేదీ బుధవారమునాడు ఉదయమున 8 గంటలకు నిరాహారదీక్షను వదలి ఫలరసమును త్రాగును. అటుపిమ్మటగూడ యిప్పటివలెనే మహాత్ముని చూచుటకు అధికారులు ప్రేక్షకులను రానిచ్చుటకో లేక యింకను తెలియలేదు. అటుపిమ్మటగూడ ప్రేక్షకులను రానిచ్చుటకు అధికారులు అంగీకరించిన యెడల సి. రాజగోపాలాచారిగారును, ఎం. ఎస్. అనీగారును మరల మహాత్ముని చూతురు. అంతవరకును వీరిద్దరును పూనాలోనే వుంటారు.

శ్రీమతి సరళాదేవిగారు

స్వర్గీయ రవీంద్ర నాథ టాగోరు గారి కుమారుడు రతీంద్రనాథుగారును ఆయన భార్యయును నిన్నను మహాత్ముని చూచిరి. రవీంద్రనాథుగారి మేనకోడలు శ్రీమతి సరళాదేవి గారు నేడు వుదయమున మహాత్ముని చూచిరి.

మద్రాసు మహిళాసంఘం నాయకుల రాక

డాక్టరు సుబ్బరాయనుగారి భార్య శ్రీమతి రాధాబాయి, స్వర్గీయ ఎస్. శ్రీనివాసయ్యంగారి కుమార్తె శ్రీమతి అంబుజమ్మ, శ్రీమతి జానమ్మగార్లు మహాత్ముని చూచుటకు నేడు పూనా వచ్చిరి. వీరు నేడు మధ్యాహ్నము మహాత్ముని చూచెదరు.

మహాత్ముని విడుదల

—(*)—

కలకత్తా షెరీఫు సభలో తీర్మానం

కలకత్తా, ఫిబ్రవరి 27:—

కలకత్తా షెరీఫు సర్ యస్. రహమానుగారి యేర్పాటు ప్రకారము కలకత్తా పురమందిరములో నేడు సాయంకాలము బహిరంగసభ జరిగినది. పురమందిర మంతయును ప్రజలతో క్రిక్కిరిసియుండెను.

షెరీఫు సర్ ఫజులురహమాను మేయరు, హేమచంద్ర మస్కారు, బసుమతి పత్రికా సంపాదకుడు హేమేంద్రప్రసాదు, టి. సి. గోస్వామి, జే. సి. గుప్త, మార్వీ అబ్దుసమదేగార్లు మొదలైనవారు సభలో మాటలాడిరి.

ఆ సభలో యీ దిగువ తీర్మానము ఆమోదించబడెను.

"గాంధిమహాత్ముడు నిరాహారదీక్షను పూనుటవలన మహాత్ముని కిపుడు ప్రాణాపాయస్థితి కలిగినదని వార్తలు సరిపచ్చుచున్నవి. గనుక యెట్టి మరతులును లేకుండా వెంటనే మహాత్ముని వదలవలెనని యీ సభవారు దొరతనమువారిని కోరుచున్నారు.

వార్ధా ప్రత్తిదళారీల తీర్మానము

వార్ధా, ఫిబ్రవరి 27:—

"గాంధిమహాత్ముని వెంటనే యెట్టిమరతులు లేకుండా వదలవలెనని యీ సంఘమువారు దొరతనమువారిని కోరుతున్నారు." అనే తీర్మానము నేడు వార్ధాలో జరిగిన కాటన్ బ్రోకర్స్ అసోసియేషనువారి సభలో ఆమోదించబడెను.

నేట్రకోనలో ప్రార్థనలు

కలకత్తా, ఫిబ్రవరి 27:—

బెంగాలులో నేట్రకోనలో ప్రజలందరును యీనెల 24 తేదీని బాహారముగానుండి మహాత్ముని ప్రాణరక్షణము కొరకు భగవత్ప్రార్థనలను జరిపిరి.

కమ్యునిస్టుపార్టీవారి యేర్పాటు ప్రకారము ఆనాడు సాయంకాలము నేట్రకోనలో మైదానములో బహిరంగసభ జరిగినది. వెంటనే యెట్టి మరతులు లేకుండా మహాత్ముని వదలవలెనని కోరునట్టి తీర్మానము ఆసభలో ఆమోదించబడెను. (అ. ప్రె.)

కార్యవర్గసభ్యుల రాజీనామా

బంగరాష్ట్ర హిందూసభవారి ప్రశంస

కలకత్తా, మార్చి 1:—

రాజప్రతినిధి కార్యవర్గమునుండి రాజీనామానిచ్చిన సభ్యులను అభినందించుచు, ఇతర సభ్యులు రాజీనామా నివ్వనందుకు అసంతృప్తి వెలిబుచ్చుచు, బెంగాల్ రాష్ట్రీయ హిందూ సభ కార్యవర్గమువారు ఒక తీర్మానము గావించిరి.

ఢాక్కా-విశ్వవిద్యాలయములో జరిగిన అల్లరులనువిచారించి నేరస్థులను దండింపవలెనని సభవారు మరియొక తీర్మానము గావించిరి.

ఆహార సమస్య

ప్రభుత్వమువారు ఆహారసమస్యను పరిష్కరింపలేదని తెలుపుచు, ఆహారపదార్థముల పరిఫరానుజమాయిష్ చేయుటకొక అనధికార సంఘము నేర్పరుపవలెనని సభవారు సూచించిరి. ఆహార సమస్యను పరిష్కరించుటకు సభవారొక ఉపసంఘము నేర్పరిచిరి.

రాష్ట్రీయ హిందూసభకు డా॥ శ్యాంప్రసాదు ముఖర్జీగారు అధ్యక్షుడుగానును ఎన్. సి. ఛటర్జీ వర్కింగ్ ప్రెసిడెంటుగానును తిరిగి ఎన్నుకొనబడిరి. (అ. ప్రె.)

యును నిన్నను మహాత్ముని చూచిరి. రవీంద్రనాథుగారి మేనకోడలు శ్రీమతి సరళాదేవి గారు నేడు వుదయమున మహాత్ముని చూచిరి.

మద్రాసు మహిళాసంఘం నాయకుల రాక

డాక్టరు సుబ్బరాయనుగారి భార్య శ్రీమతి రాధాబాయి, స్వర్గీయ ఎస్. శ్రీనివాసయ్యంగారి కుమార్తె శ్రీమతి అంబుజమ్మ, శ్రీమతి జానమ్మగార్లు మహాత్ముని చూచుటకు నేడు పూనా వచ్చిరి. వీరు నేడు మధ్యాహ్నము మహాత్ముని చూచెదరు.

ప్రకటన రేట్ల హెచ్చింపు

—(*)—

పత్రికల కంట్రోలుఆర్డరు సవరణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:—

ఇండియా ప్రభుత్వమువారి ప్రత్యేక గజెట్టులో ఈక్రిందివిధముగా ప్రకటింపబడినది.

డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సునందలి 81 రూలు (2) వ సబ్ రూలుద్వారా సంక్రమించిన అధికారములను పురస్కరించుకొని ఈ ప్రకటన జారీచేయబడిన నాటినుండియు 1942 సం॥పు న్యూస్‌పేపరు కంట్రోలు ఆర్డరులో ఈ క్రింది క్రొత్తసవరణలు చేయబడునని కేంద్రప్రభుత్వమువారు తెలుపుచున్నారు.

(1) 5 వ క్లాజు (2) సబ్‌క్లాజుకు బదులు ఈక్రింది విషయము పొందుపరుపబడినది:-

(2) మార్చి 1 తేదీ లగాయతు, కేంద్రప్రభుత్వమువారి అనుమతి పొందినతప్ప నెవ్వరు ఒకేస్థలములో ఒకేరోజున, ఒక దైనికపత్రిక సంచికకుమించి ముద్రింపరాదు, తయారుచేయరాదు, ప్రచురింపరాదు. కేంద్రప్రభుత్వమువారి అనుమతి పొందినప్పుడు, ఈక్లాజు ఉద్దేశ్యములకుగాను, ప్రతిసంచిక ప్రత్యేక పత్రికగా పరిగణింపబడును. (2) 9 వ క్లాజులో 'పబ్లిష్' అనుమాటకుబదులు 'ముద్రించుట తయారుచేయుట, ప్రచురించుట' అనుమాటలు పొందుపరుప బడుచున్నవి.

"పత్రికలను వాపసుచేయుట

(3) 11 క్లాజుకు బదులు ఈ క్రింది మాటలు పొందుపరుప బడుచున్నవి.

"పత్రిక ప్రతులు అమ్ముడుపోని కారణముచేతి, యెవ్వరు అమ్ముడు పోని పత్రికల ప్రతులను వాపసు చేయరాదు. వాపసు చేసెదనని సూచింపరాదు, వాపసుచేయ బ్రయత్నింపరాదు. ఇట్టి పత్రికలకు ప్రతిఫలమంగీకరింపరాదు, అంగీకరింతునని సూచింపరాదు, ప్రతిఫలముపొంద బ్రయత్నింపరాదు.

ఈ నియమములు ఈ క్రింది సందర్భములలో వర్తింపవు.

(1) అమ్ముడుపోని పత్రికలను పనికిరాని కాగితముగాగాని, లేక పాకింగు లేక మైనచుట్టు కాగితముగాగాని అమ్ముసందర్భమునను, మరేవిధముగానైనను నిరుపయోగపరుచు సందర్భమునను, (2) శత్రుచర్యవల్ల అమ్ముడు పోకపోయిన పత్రికల ప్రతులను తిరిగి యిచ్చుసందర్భమున.

అడ్వర్టైజుమెంట్లు

11 వ క్లాజు తరువాత ఈ క్రింది క్లాజు చేర్చబడుచున్నది.

1943 సం॥ ఏప్రిల్ 1 తేదీలగాయతు, ఎవ్వరు, యేపత్రికలోను ఎట్టి అడ్వర్టైజుమెంటుకు, 1940 సం॥ ఫిబ్రవరి 21 తేదీన ఆపత్రికలో అమలులోనున్న అడ్వర్టైజుమెంటురేట్లకు 1½ రెట్లకంటె తక్కువగా వాజీ పుచ్చుకొనరాదు.

వివిధతరగతులకు చెరిన పత్రికలలో వార్తలకు ప్రకటనలకు యుండవలసిన దామాషాపట్టికకూడ ప్రకటింపబడినది. ఏప్రిల్ 1 తేదీల గాయతు యెవ్వరు ఈ దామాషాకు మించి పత్రికలలో అడ్వర్టైజుమెంట్లను ముద్రింపరాదు, ప్రకటింపరాదు. (అ. ప్రె.)

డా. బెనిస్‌కు రాయబారం

—(:)—

లండనులో భారతీయుల సభ

(ప్రత్యేకవిలేఖరి)

లండను, ఫిబ్రవరి 28:—

లండనులోని భారత కాంగ్రెసు సంఘము ప్రతినిధులతో మాటలాడుటకు లండనులోనున్న జెకోస్లావికియాప్రభుత్వము అధ్యక్షుడు డా॥ బెనిసు అంగీకరించెను. ఈ ప్రతినిధివర్గం వారు గాంధిమహాత్ముని నిరాహార దీక్షవలన యిండియాలో కలిగిన పరిస్థితులను వారికి తెలియజేసెదరు. ఈ ప్రతినిధివర్గము వారింతకు పూర్వమే అమెరికా రాయబారితోను చీనా రాయబారితోను మాటలాడిరి.

ట్రాఫల్గరు స్క్వయరులో భారతీయుల సభ

లండనులో నున్న భారతీయుల, రాజకీయ, సాంఘిక, సంఘముల వారందరును కలసి లండనులో ట్రాఫల్గరుస్క్వయిరులో సభ చేస్తారు. గాంధిమహాత్ముని వెంటనే ఎట్టి మరతులును లేకుండ వదలవలెనని కోరుతూ ఈ సభలో తీర్మానములను చేస్తారు.

నవభారతి పత్రికా సంపాదకుని అరెస్టు

ఢాక్కా, ఫిబ్రవరి 27:—

'నవభారతి' యను వారపత్రిక సంపాదకుడగు అనిల చంద్రఘోషుగారు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు ననుసరించి అరెస్టు చేయబడెను. ఈయన ఢాక్కా పత్రికారచయితల మిష్టపూరు గాలివాన సహాయ సంఘ కార్యదర్శి. ఇదివరకు డిటెన్యూగా నుండెను.

కలకత్తాలో ఇండ్ల సోదాలు

కలకత్తా, ఫిబ్రవరి 28:—

పోలీసులు నేడు నగరమునందు 6 గృహములను సోదాచేసి డిఫెన్సు రూల్సు క్రింద 3 అరెస్టుచేసిరి.

సబు ఇన్‌స్పెక్టరుకు కత్తిపోటు

కలకత్తా, ఫిబ్రవరి 28:—

నేడు వుదయము హారిసన్ రోడ్డు ఎమెహరెస్టురోడ్డు కూడలి స్థలములో ఒక పోలీసు సబు ఇన్‌స్పెక్టరును కత్తితో పొడవగా ఆతనికి తీవ్రగాయములు తగిలెను. వెంటనే ఆతడు మెడికల్ కాలేజి ఆసుపత్రికి తీసికొనిపోబడెను.

పూనాలో పూరేగింపు అరెస్టులు

పూనా, ఫిబ్రవరి 28:—

లాఠీచార్జీయైనదు గా పూరేగింపు చేయబ్రయత్నించినందులకు నేడు పోలీసులు దాదాపు అరవైమంది నిని అరెస్టుచేసిరి. (అ. ప్రె.)

ఫిన్లాండు రాయబారుల సమావేశం

బర్లిను, ఫిబ్రవరి 28:—

బయటిదేశములలో గల ఫిన్లాండు రాయబారులందరు ఫిన్లాండులో సమావేశము కానున్నారని జర్మను వార్తాసంఘము తెలిపెను.

సీసా 1 కు 1 రూపాయి.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

డ్రైనేజీ పనులు

కార్పొరేషన్ జంతురక్షణ డిపోలలోని యెద్దులను మేపుటకు 1948-44 సం॥నకు కావలసిన ఘుమారు 65,00,00 పౌండ్ల పచ్చిబియ్యపు తవుడు, 12,00,000 పౌండ్ల ఊలపలు సరఫరా చేయుటకు మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారిచే రిప్పన్ బిల్డింగ్సులో వారి ఆఫీసునందు 1943 మార్చి 8 వ తేదీ సా॥ 3 గం॥లవరకు సీల్డుకవర్లలో టెండర్లు తీసికొనబడును.

టెండరుఫారములు మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసరుగారివద్ద ఫారము 1-కి రు 1/- వంతున దొరకును. టెండరు ఫారములో తెలిపిన మొత్తమును కార్పొరేషన్ ఖజానాలో డిపాజిట్టు చేసి సదరు చలానా రసీదును టెండరుతో జతపర్చి పంపవలెను. మాసరాలు తెల్లని పెద్ద సీసాలలో సీలువేసి పంపవలెను. అధికారులచే టెండర్లు పరిష్కరింపబడిన తరువాత తన టెండరు అంగీకరింపబడినది లేనిది ఆయా టెండరుదారులకు తెలియజేయబడును.

రిప్పన్ బిల్డింగ్సు, 27—2—43. } ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

నోటీసులు

మద్రాసు కార్పొరేషను

త్యాగరాయనగర్, విద్యోదయా బాలికా పాఠశాలకు వెనకనున్న నూంబళం ఆర్. ఎస్. నెం. 40, కార్పొరేషను భూమిలోని మంచియిళ్ల స్థలములు ది 1943 సం॥ మార్చి 6-వ తేదీ శనివారం ఉదయం గం. 9 లకున్ను తరువాత తెలిపిన పరచు దినములలోను పానగల్ పార్కువద్ద ఎదురుగా నున్న సూపర్వయిజరు ఆఫీసువద్ద సదరు ఆఫీసు నోటీసుబోర్డులోని మరతులు, నిబంధనలకు లోబడి బహిరంగవేలములో అమ్మబడును. మరతుల ప్రతులు, ప్లాట్ల పట్టాల వివరములు సూపర్వయిజరు వద్ద ఆఫీసు పనిచేయు అన్నిరోజులలోను ఉదయం గం. 8 మొదలు గం. 11 లవరకు, సాయింత్రం గం 3 లు మొదలు 5 లవరకు దొరకును.

రిప్పన్ బిల్డింగుతు, 1943 ఫిబ్రవరి 24. } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు.

చిత్తూరు జిల్లాజడ్జి కోర్టులో
A. S. No. 105 of 1942
O. S. No. 1603 of 1932

అపీలు వాది:—తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ కమీషనర్.

అపీలు ప్రతివాది:—తిరుత్తణి తాలూకా, సంతావగోపాలపురం గ్రామంలో యుండు మాంబాకం చెరువాయిరెడ్డి కుమారుడు సుబ్బారెడ్డి.

చంద్రగిరి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కోర్టులో O. S. No. 16/3/32 ఎక్జిక్యూషన్ ఆర్డరు పైన పైనుదటలోని వాది అపీలుచేసి సదరు అపీలు 5-3-43 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఆ కోర్టు వారు కౌంటరు ఎక్సపార్టీ డిక్రీగా తీర్మానం చేయబడును.

చిత్తూరు, 27-2-43. } సి. ఆర్. పార్థసారథి అయ్యంగార్, అపీలు వాది అడ్వొకేటు

FREE
STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED
SRINAGAR, KASHMIR

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost, in fast and shining colours of Blue Pink Salmon Green Yel Red low, Lavender Chocolate, Voilet and Black. Any 16 cakes by V. P. of Rs. two only.
Diamond Soap Co., BOMBAY 4

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి
కుష్టు - సుఖ - చర్మ - బొల్లి
బౌషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవమునుండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి, వినుకు వేలకొలదులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

సుదర్శన కామేశ్వర లేహ్యం
A WONDER MADAN KAMESWAR LEHYAM
P. C. & CO. PERIDEPI
సి. శ. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (సెల్లారుజిల్లా)

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ మాఘ బ॥ ఏకాదశి
1943 సం॥ మార్చి 2 మంగళవారం
ము॥ ఏ రా 12-59 పూషా సా 6-47
వర్జ్యం శేషం ఉ 6-52 కు వ రా 2-14 మొ 3-48 కు
బ॥ ద్వాదశి మార్చి 3 బుధవారం
బు॥ ద్వా రా 10-35 ఉ స్వా సా 5-7 వర్జ్యం రా 8-50 మొ 10-20 కు.

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ మాఘ బ॥ దశమి
సోమవారము

కొత్త పన్నులు

సంగ్రామారంభ వత్సరముతో పోల్చిచూచినయెడల, భారత ప్రభుత్వపు ఆదాయము గతమూడు వత్సరములలోను, రెట్టింపుకుపైగా పెరిగినది. అయినను, ప్రభుత్వము వారి ఆయవ్యయపట్టికయందు ప్రతి వత్సరమును లోటులు మాత్రము తప్పుటలేదు. 1942—43 వత్సరమున రు 47 కోట్లు లోటు గలుగునని ఆర్థికసభ్యుడు అంచనా వేసెను. కాని ఇపుడాలోటు రు 94 కోట్లను మించుటకు సిద్ధముగనున్నది. అది యట్లుండ, రాబోవు వత్సరమునకు ఆర్థికసభ్యుడిపుడు కేంద్రశాసనసభలలో ప్రవేశపెట్టిన, ఆయవ్యయపట్టికయందు, మరల రు 60 కోట్ల లోటు ప్రత్యక్షమైనది; ప్రతివత్సరమును ప్రజలపై విధింపబడుచున్న కొత్తపన్నుల సంఖ్య అధిక మగుచున్నను గూడ, వ్యయభారమీ విధముగ మితిమీరి పోవుచుండుట ప్రజల కెంతయు దిగులు కొల్పుట సహజము.

సర్ జెరిమి రెయిస్మన్‌గారు ఆయవ్యయపట్టికయందు గన్పరచిన అంకెల నించుక పరిశీలించినయెడల, ఈ లోటులు భారత దేశమున కంటగట్టుటయం దెట్టి న్యాయమును గనుపింపదు. హోలుసాలున ప్రభుత్వమువారు ఖర్చుపెట్టుచున్న రు 273 కోట్లలో సివిలు పరిపాలన కొరకును ప్రజాసౌకర్యముల కొరకును రు 55 కోట్లకంటె ఎక్కువ వెచ్చింపలేదు. రాబోవు వత్సరమీ మొత్తము రు 60 కోట్లపరకు పెరుగవచ్చును. సంగ్రామము పూర్వపు వత్సరములతో పోల్చినయెడల నీ వ్యయము అయిదు రెట్ల వరకును పెరిగినది. దీనినిబట్టి ఈ లోటులకును, వానిని భర్తీ చేయుటకు విధింపబడుచున్న క్రొత్తపన్నులకును ఈ సైనిక వ్యయమే కారణమని వేరుగ జెప్పనక్కరలేదు. రెయిస్మన్‌గారి రింత వ్యయమును భారత దేశముపై విధించుట కెటు లంగీకరించిరో దుర్గాహ్యముగ నున్నది. 1939 సంవత్సరమున, బ్రిటిషు ప్రభుత్వమును భారతప్రభుత్వమును ఏర్పరచుకొనిన ఒడంబడిక ప్రకారము, కేనలము భారతదేశ పరిహద్దుల రక్షణ కవసరమగు శాంతి సమయపు సైనికవ్యయమును మాత్రమే భారతప్రభుత్వము వహింపవలెను. ధరల పెరుగుదలచే నగు మొత్తమును స్వంత యుద్ధచర్యలకగు వ్యయమును తప్ప అదనపు ఖర్చుల భరింప నక్కరలేదు. ఆ లెక్కను, భారత ప్రభుత్వము సాలీనా ఘుమారు 50 కోట్ల కంటె ఎక్కువ మొత్తము పెచ్చింప నక్కరలేదని అంచనా వేయబడెను. భారతప్రభుత్వము గత మూడువత్సరములలోను, లక్షలకొలది కొత్త సైన్యమును తయారుచేసినది. మిత్రమండలి సౌకర్యార్థము విమానాశ్రయములను నౌకాశ్రయములను నిర్మించినది. ఈ సౌకర్యములన్నియు బ్రిటను అమెరికాలు, శత్రుదేశములపై దాడి సల్పుటకే ఉపయోగింపబడుచున్నవి. ఇంతవరకు తయారుచేయబడిన సైన్యము నందత్యధిక భాగము, విదేశములందలి యుద్ధరంగములకు పంపబడుచున్నది. అందుచే పై సౌకర్యములకును, కొత్తసైన్యముల తయారు చేయుటకును అగు వ్యయము లన్నిటిని, న్యాయముగ బ్రిటిషుప్రభుత్వమే భరింపవలసి యున్నది. దాని నీ విధముగ "ఉమ్మడి" ఖర్చులనుపేర భారతదేశముపై విధించుట కంటె అక్రమ ముండదు. 1939 సంవత్సరపు ఒడంబడికయందు గూడ ఇట్టి ఖర్చులు భారతదేశము చెల్లింపవలెనని యుద్దేశింపబడలేదు.

రాబోవు వత్సరమున నేర్పడు లోటును కొంతవరకు భర్తీ జేయుటకు ఆర్థికసభ్యుడు దలపెట్టిన పన్నులు గూడ, సరియైన పని తలంపము. వీనిలో తపాలారేట్ల హెచ్చింపు వాణిజ్యాభివృద్ధికి చాల ప్రతిబంధకముగ నుండును. జాబులపైనను, బంగీలపైనను రవాణారేట్లు పెరుగుటచే, వర్తకులిదివరకే చాల కష్టపడుచుండిరి ఈ క్రొత్త హెచ్చుదలలు వారి స్థితి నింకను హీన మొనర్చును. ప్రభుత్వమువారు దలపెట్టిన పొగాకు పన్నువలన, పొగాకు సాగుచేయు వ్యవసాయకుల రాబడిగూడ తగ్గుట నిశ్చయము. చాల రాష్ట్రములలో ప్రభుత్వము లిదివరకే పొగాకు విక్రయముపై పన్నువసూలు చేయుచున్నవి. కేంద్రప్రభుత్వము వారిపుడు దలపెట్టిన పన్నువలన, పొగాకు వ్యాపారస్థులు, ఉభయ ప్రభుత్వములకును గూడ పన్ను చెల్లించుకొనవలసివచ్చును. విక్రయములమీదనే ఈ పన్నువిధింపబడునని చెప్పి, ఆబ్కారీ పన్ను అని పేరిడినను, దాని వలన వ్యవసాయకులకు వచ్చుధరలు తగ్గిపోవునను విషయమును కాదనజాలరు. ఈ పన్నుతోబాటు, విదేశముల నుండి దిగుమతియగు సరకుపై దిగుమతిసుంకములగూడ సరిసమానము హెచ్చించియున్నచో, 'గ్రుడ్డిలో మెల్ల'గ నుండెడిది. కాని అటుల విధింపకపోవుటవలన, దేశమునందలి పొగాకు వుత్పత్తి విదేశముల పోటీకి నిలచుట కిదివరకు గల ప్రత్యేక సౌకర్యము గూడ చాలవరకు తగ్గిపోవును.

కట్టెల కరువు

శ్రీ టి. భాస్కరరావునాయుడుగారు మదరాసు కలెక్టరుగా వచ్చింది మొదలు వంటచెరుకుగాను నగరవాసులు పడే యిబ్బందులు తొలిగించటానికి శాయశక్తులా ప్రయత్నంచేస్తూనే వున్నారు. ఇప్పటికి నగరంలో ఆరు కొత్తడిపోలను ఏర్పాటు చేసినట్లూ, ఇంకా కొన్ని ఏర్పాటు చేయబోతున్నట్లూ తెలుస్తుంది. ఐనప్పటికీ, ప్రజల కష్టాలింతవరకు గట్టెక్కలేదు. ఏడెనిమిది లక్షల జనాభా గలిగిన ఈ నగరంలో, రోజుకు దరహంమీద 500 టన్నుల కట్టెలు సరఫరా కావలసిన పట్టణంలో, ఎక్కడో ఆరు డిపోలను స్థాపించి నంత మాత్రాన అవి ఏమూలకూ రావు. పైగా, కట్టె వేళ్లు కావలసిన వేదా బిక్కట్టి ప్రతి ఆసామీ కలెక్టరు కచేరీకి స్వయంగా వెళ్లి అనుమతి చీట్లు తెచ్చుకోవాలి. ఈ చీట్లున్నవాళ్లకు కూడా డిపోవద్ద కట్టె వేళ్లు అనాయాసంగా దొరకడం లేదంటున్నారు.

వంటచెరుకు సరఫరా విషయంలో ప్రభుత్వంవారి కొకనిర్ణీత విధానమంటూ లేకపోవడం దీనికంతకూ మూలకారణంగా కన్పిస్తుంది. టన్నుయింత వెలకు అమ్మవలెనని కట్టెల ధర నిర్ణయించారేగాని, అమ్మకపు దార్లకు తోటలనుంచి క్రమంగా కట్టెసరఫరా అయ్యే యేర్పాటులు మాత్రం అధికారులు చెయ్యలేదు. 'కట్టెలవెల ఎప్పుడో ఎనిమిది నెలల క్రితం నిర్ణయించారు. ఆ వెలకు అమ్మితే మాకు గిట్టుబాటు కాదం' టారు డిపో యజమానులు. అందుచేత, ఇదివర కంతా మామూలుగ ప్రజలకు అందుబాటులో వుండే డిపోలు చాలా భాగం మూతబడ్డవి. కట్టె సప్లయి అయ్యే అసలు తావులో ప్రభుత్వంవారు తగిన కట్టుబాటు చేయకుండా, ఇక్కడధరలు మాత్రం నిర్ణయించడంవల్ల ఏర్పడ్డ చిక్కిది. పోనీ, ప్రభుత్వంవారైనా తమ అడవులనుంచి కావలసిన కట్టెను సప్లయి చేస్తారా అంటే అదీ చెయ్యరు.

దీనికితోడు, మిలిటరివారికిగాను అసలు తోటలవద్దనే హెచ్చు ధరలకు కంట్రాక్టుచారులు కొనుగోలు చేస్తున్నట్టుకూడా తెలుస్తుంది. మిలిటరీకోసం ధరలు పెంచినప్పుడు, ప్రైవేటు వ్యాపారస్థులకు వెనకటి వెలలకే కట్టె లభించమంటే ఎలా లభిస్తుంది? మిలిటరీ సప్లయిల హేతువుచేత కట్టె వేళ్లకేగాదు, ప్రతి ఆహార సామగ్రికీ ధరలు పెరిగిపోవటం కండ్లారా చూస్తుండంగా, "పదిలక్షలమంది సైనికులు అదనంగా ఈ దేశంలో వున్నంతమాత్రాన 3800 లక్షల భారతప్రజల జీవితపరిస్థితులు తారుమారైన వనటం అసంబద్ధ"మని గవర్నరు సలహాదారు ఆస్టిన్‌గారు మొన్న గంభీరోపన్యాసం చెయ్యటాన్ని ఏమనాలి? వాస్తవమైన పరిస్థితులు తెలుసుకోకుండా, శుష్కతర్కంతో ప్రజల చిక్కులు పరిష్కారంచేయగల మనే వైఖరిని ప్రభుత్వంవారింతటనైనా నదిలిపెట్టాలి.

పట్టణంలోని ప్రజ లందరికీ వెనకటివలె ధారాళంగా వంటచెరుకు లభించాలంటే, ప్రభుత్వంవారు మామూలు వ్యాపారస్థులతో ఏదైనా వొక పద్ధతికి రావాలి. లేదా, తమ స్వాధీనంలోవుండే అడవులనుంచి అవసరమైనంత కట్టెను సరఫరా చెయ్యాలి. ప్రజ లందరికీ అందుబాటులో వుండేట్టు నగరంలో అనేకచోట్ల డిపోలు స్థాపించాలి. చీట్లపద్ధతి పెట్టేట్టుంటే కిరసనాయిలుకు వలె ఏ. ఆర్. పి. వారి ద్వారా ప్రతి యింటికీ చీటీ సప్లయి చేయించాలి.

చైనాయుద్ధం:

నాంచంగువద్ద పోరాటం

యూనానులో జపానుసేనల ఉత్తర గమనం

నాంకింగు, ఫిబ్రవరి 28:—

చైనాలో నాంచంగుకు పడమరగానున్న నింగపదిని బాటిపట్టిరి. కాని ఆ జపాను సేన ఆవది యిరువైపులకు ఛేదింపబడెను.

ఆన్సీకి పడమరగాను, హూనాన్ పరగణా మధ్యభాగంలో మీన్యాంగుపు పురాపంలోను యూనాను పరగణా పశ్చిమభాగంలోని పాంగ్వీనుది పశ్చిమ తీరముందును జపానుసేనలు ఉత్తరంగా ముందుకుపోవలెనని ప్రయత్నించుచున్నవి.

మింక్వాసువద్ద జపానుసేనలతో తీవ్ర పోరాటం జరుగుచున్నది. ఉభయ పక్షములకు చాలానష్టము కలిగినది.

రష్యాయుద్ధం:

కీవుమార్గమున రష్యను పురోగమనం

దక్షిణ యూక్రేనులో యుద్ధతీవ్రత

మాస్కో, ఫిబ్రవరి 28:—

యూక్రేను ఉత్తరభాగమునఖార్కోవు నుండి పోల్టావామీదుగా కీవునగరమును చేరుకొనుటకు సోవియటుసేన బ్రహ్మాండమైన ప్రయత్నము చేయుచున్నది. కీవు నీపరునది మీద కలదు. ఖార్కోవు - కీవుమార్గమున రష్యనులు ముందుకుసాగి చాలా క్రొత్తస్థలము లాక్రమించిరి. ఖార్కోవునుండి మాత్రమేకాక కుర్స్కునుండి కూడ ఒక రష్యనుసేన కీవును సమీపింప జూచుచున్నది. ఒకచోట 200 మంది శత్రుసైనికులు కొలది సేపటిలోనే హతులైరి. ఈ రెండుమార్గములలో ఖార్కోవు - కీవు మార్గములోనే జర్మను ప్రతిఘటనము చాలా ఎక్కువగా నున్నది.

యూక్రేను దక్షిణభాగము

యూక్రేను ఉత్తరభాగములో వలెనే దక్షిణభాగములో కూడా గొప్ప రష్యనసేన టాంకుబలములతో సహా, పురోగమన సామర్థ్యమును కనబరచుచున్నది. క్రామటోర్స్కయాను పట్టుకొను నిమిత్తమచ్చటను, వారాషిలావ్గ్రాడుకు సైరుతిగాను జర్మనులు గొప్ప తిరుగుదాడులు ప్రారంభించిరి. ఈ ప్రదేశములు డానెట్జునదీ ప్రాంతమున చాలా పారిశ్రామిక ప్రాముఖ్యము గల ప్రదేశములు. ఫ్యాక్టరీలు విశేషముగా కలవు. క్రామటోరస్కయాకు సైరుతిగా జర్మనుటాంకుల సాయుధశకటముల సమూహములు పైబడి ఘోరసమరము గావింపగా రష్యనుటాంకు విధ్వంసక ఫిరంగులు ఆ సంరంభమును చల్లార్చెను. 28 జర్మనుటాంకులు అతి శీఘ్రముగా నాశనమయ్యెను.

ఇంకను దక్షిణము ఆజోవు సముద్రతీరమున రాస్టావునుండి పడమరగా బయలుదేరిన సోవియటుసేన టాగనరాగు మారియపోలులను పట్టుకొనుట ప్రధాన లక్ష్యముగా పెట్టుకొని పనిచేయుచున్నది. రాస్టావుకు పడమర రష్యన్ స్వాధీనమైన స్థలములను రాబట్టుకొనుటకు శత్రువు ఎంత పెనరులాడినను లాభము లేకపోయెను.

ఖార్కోవు నగరదృశ్యము

కొలది దినములక్రిందట రష్యను వశమైన ఖార్కోవు నగరములో, శత్రువుచేత అపరిమితమగు బాధలపాలగుచున్న ప్రజ లిప్పుడిప్పుడే కోలుకొనుచున్నారు. జర్మనులు ప్రజలనానేక విధముల హింసించిరి. లాఠీలతో చావమోదిరి.

జర్మనుల ధాన్యపునష్టం

శాశ్వతముగా ఖార్కోవు తమ చేతిలో నుండునని దృఢముతో శత్రువు యూరోపులో కొరికినధాన్యము నంతటిని ఈ నగరములో చేర్చియుంచెను. దురదృష్టవశాత్తు నగరమును ఖాళీచేయవలసినప్పుడు ప్రాణములను దక్కించుకొనుటకై ధాన్యపు నిలువలను వదలిపెట్టి వెనుకకు తిరిగిపోకుండ పారిపోయెను. ఖార్కోవు తమస్వాధీనమున్న కాలములో జర్మనులు కొన్నివేల మందిని నిలబెట్టి కాల్చివేసిరి.

మాస్కోరంగం

కుర్స్కునుండి ఉత్తరముగా సోవియటు సేన ఓరెలవంకకు సాగుచున్నది. క్రొత్త స్థలములను పట్టుకొనెను. ఎదురుతిరిగిన రెండు జర్మనపటాలములు నుగ్గునూచయైనవి.

కాకసస్‌రంగం

క్యూబాన్ ప్రదేశములో రష్యనులు ముందుకు త్రోసుకొనివచ్చిరి.

ప్రపంచశాంతికి పోప్పు యత్నము

బర్న్, ఫిబ్రవరి 28:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల నుండి వచ్చిన న్యూయార్కు రోమన్ కాతలిక్ మతగురువగు మాన్సిన్యర్ ఫ్రెల్ మెన్ గారు ఇటలీలో రోమన్ కాతలిక్ ప్రధానగురువగు పోపుగారితో సంభాషణలు జరుపుచున్నారు.

జర్మనీ సంచలనం

పోపుగారివద్దజర్మనురాయబారిగానున్న వాన్ బర్గన్ గారు జర్మనీపోయిరి. ఈసంగతిని, ఇటలీప్రభుత్వముతరఫున క్రొత్త రాయబారిగా నియమింపబడిన కియానో ప్రభువు పోపుగారి సమక్షమున ఆ పదవిని స్వీకరించు నవకాశ మంకను లభింపకపోవుటను గమనింపగా మిత్రమండలిరాజ్యములతో సమాధానమునకుగాను పోపుగారు పాటుపడుచున్నట్లు వూహించుటకు వీలుకలగుచున్నది.

ట్యునీసియా యుద్ధం:

మారెతు శ్రేణి భేదింపబడుచున్నది

కాసైరెన్‌వద్ద శత్రువింకను పారిపోవుచున్నాడు

లండను, ఫిబ్రవరి 28:—

మారెతు దుర్గశ్రేణివద్ద బ్రిటిషు అష్టమ సైన్యం శత్రువుపై దాడిసాగించిన దని అంకారారేడియోలో ప్రకటింపబడినట్లుగా ఆఫీర్సు రేడియోలో చెప్పబడెను.

మారెతు దుర్గశ్రేణిని బ్రిటిషు సైన్యం పెక్కుచోట్ల భేదించిచొచ్చుకునిపోయె నని మెరాకోరేడియోలో చెప్పబడెను.

అష్టమ సైన్యానికి చేరియున్న చాడ్ సరోవరప్రాంతసైన్యములుకూడా ముందుకు పోవుచున్నవని బ్రెజావిల్లే రేడియోలో చెప్పబడెను.

మారెతుదుర్గశ్రేణివద్ద ఫిరంగి యుద్ధము జరుగుచున్నది.

ఊనెల్పియా లోయలో

ఊనెల్పియాలోయలో పశ్చిమభాగమందు సీబౌకు ఆగ్నేయంగా శత్రుసేనలు వెనుకకు పారిపోవుచున్నవి.

వాడిజిగావు కొండప్రాంతంలో (మారెతులైనువద్ద) జర్మను ఫిరంగులు చాలా ప్రతిష్ఠింపబడియున్నవి. ఈ జర్మనుఫిరంగుల స్థానములపైపు బ్రిటిష్ ఫిరంగులు కాల్పబడుచున్నవి. మారెతులైను వద్దకు విమానఘ్న ఫిరంగులను అనేకముగా జర్మనులు చేర్చియున్నారు.

ఉత్తర ట్యునీసియాలో

మెజెన్ ఎల్‌బాబ్ వద్ద జరిగిన పోరాటంలో 150 మంది జర్మనులు ఖైదీలుగా స్వాధీనసైనికులచే పట్టుకోబడిరి.

కోస్తా ప్రాంతంలో 850 మంది జర్మనులు ఖైదీగా పట్టుకోబడిరి. కోస్తా ప్రాంతంలో కాప్‌సెర్రాటు మొదలుకొని జెబెమన్సూరువరకు గల ప్రాంతాన్ని శత్రువుల వశం కాకుండా మిత్రసేనలు వశపరచుకొనియున్నవి. ఫిబ్రవరి 26 తేదీ మొదలు ఇంతవరకు 850 మంది జర్మనులు ఖైదీలుగా పట్టుకోబడిరి.

కాసైరెను ప్రాంతంలో శత్రుసేన లింకను వెనుకకు పారిపోవుచున్నది.

దక్షిణమున గాఫెల్లాటుఎల్ ఆరూసా, వద్దకు జర్మనులు చేరిరి. అచటినుండికూడా వారు వెనుకకు పారిపోవుచున్నారు. బూ ఆరాడావద్ద జర్మనులు ముందుకురావలె నని ప్రయత్నించిరిగాని అరికట్టబడిరి. ఈప్రాంతమంతటను వర్షం అధికంగా కురియుచున్నది. బురదలో మోటార్లు నడవలేకుండా వున్నాయి. విమానాశ్రయాలుపనికిరాకుండా వున్నాయి.

కాసరైనుప్రాంతంలో శత్రుసేనలు ఇంకా వెనుకకు పోవుచునేయున్నవి.

శత్రునావ ముంచబడెను

కొలదిదినముల క్రిందట సిసిలీసమీపంలో మిత్రవిమానాలచే శత్రువులకు చెందిన ఒక కిరసనాయిలు నావ ముంచబడెను. ఒక శత్రు క్రూయిజరు వెనకట్టబడెను. విమానదాడిలో 2 మిత్రవిమానాలు కన్పించుటలేదు.

గేబ్సుమీద మిత్రవిమానాలు దాడివెడలి బాంబులువేసెను. అచట జరిగిన విమానయుద్ధంలో 10 శత్రువిమానాలు నాశనం చేయబడెను.

చైనాకు ఎక్కువ సహాయము

కాంగ్రెసుకు సిఫార్సు

వాషింగ్టను, ఫిబ్రవరి 28:—

కాంగ్రెసుసభ్యులలో క్రిందిసభ్యులు ప్రతినిధిసభయొక్క విదేశాంగ స్థాయిసంఘ మీ క్రింది విధముగా సిఫార్సు చేసినది:—

"అరువుకవులు సహాయమును మరొక సంవత్సరముపాటు పొడిగించవలెను. చీనాకు ఇప్పటికన్న ఎక్కువగా సహాయముచేయుట అవసరము. ఇప్పుడు చీనాకన్న బ్రిటనుకు ఇరవైయైదింతలును రష్యనూకు పదింతలును ఎక్కువ విలువగల సామగ్రిని అరువు కవులు పద్ధతిపై అమెరికా సంయుక్తరాష్ట్రములు పంపుచున్నది. ఇకముందట్లుకాక చీనా అవసరముల విషయమై ఎక్కువగా శ్రద్ధతీసికొనవలెను."

జపాను ఆధీనదేశాలలో యువకులకు సైనిక శిక్షణ

లండను, ఫిబ్రవరి 27:—

జపాను తనకు యిటీవల స్వాధీనమైన బర్మా, మలయా, సుమత్రా, జావా, బోర్నియో మున్నగుప్రాంతాలలోని యువకులందరిని సైనికులుగా చేర్చుటకు జపాను నిశ్చయించియున్నదని టోకియో నుండి అందిన వార్తను స్వతంత్ర ఫ్రెంచి ఏజెన్సీ చెబుచున్నది. ఇప్పటికే, సింగపూరు, కోటాలంపూరు, నూంపలే, మెడాన్, (సుమత్రా) బాండుంగ్, బటేవియాలలో సైనిక శిక్షణ పాఠశాలలు ప్రారంభింపబడి యున్నవని కూడా తెలుస్తున్నది.

బర్మాపై మిత్రమండలి విమానదాడులు

శత్రువుకు విశేషనష్టము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:—

ఇండియాకమాండు జాయింటు యుద్ధప్రకటన ఈ క్రింది విధముగా నున్నది:—

ఫిబ్రవరి 26, 27 తేదీలలో ఆర్. ఏ. ఎఫ్. ఫైటరు కాపలా విమానములు బర్మా యందలి వివిధప్రాంతములలో జపానీసు రహదారాశకటములపై దాడులు గావించెను. ఈ దాడులు కర్ణఫుల్లాయందలి మాలూవద్దనుండి ఆరకాన్ సముద్రతీరమున కావలనున్న రామ్రీద్వీపము వరకు జరిగెను. ఈ దాడులలో మన విమానములు వైల్వేస్టేషనులను, ఇంజనులను, ట్రక్కులను, స్టీమర్లను, లాంచీలను, ఇతర నావలను ధ్వంసముచేసి శత్రువుకు అపరిమితమైన నష్టము కలుగజేసెను.

నిన్న బ్లెన్హీము బాంబర్లు ఫైటర్ల సహాయముతో వెళ్లి మయోహాంగ, రాతడాంగుల మీద బాంబులువేసి, పూర్వదాడులలో విశేషముగా నష్టపడియుండిన ఈగ్రామములకు మరింతనష్టము కలుగజేసెను.

ఈదాడులనుండి మనవిమానము లన్నియు సురక్షితముగా తిరిగివచ్చెను.

జపానునావపై దాడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:—

అమెరికా సైనికాధికారులీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఫిబ్రవరి 27 తేదీన 10 వ అమెరికా స్క్వాడ్రాన్ విమానదళమునకు చెందిన బరువుపాటి బాంబర్లు రంగూను దక్షిణమున 7 వేల టన్నుల శత్రుసరుకుల నావపై దాడిగావించెను. మన విమానములు చాల క్రిందుగా వెళ్లి బాంబులు వేసెను. నావపై సూటిగా నాల్గు బాంబులు పడినట్లును, దగ్గరగా చాల బాంబులు పడినట్లును కానవచ్చెను. నావ తగులబడి మునిగిపోవుచుండెను. నావ మునిగిపోయి యుండును.

వయింగ్‌మావపై దాడి

అనాడే మనఫైటర్ విమానములు ఆసాము నందలి మన స్థావరములనుండి బయలుదేరి వెళ్లి ఉత్తరబర్మాయందలి జపానీసు స్థావరమగు వెయింగ్‌మావపై ప్రచండదాడి గావించెను. గిడ్డంగులు, మంచుగుండు కొఠారులు మున్నగు వానిపై బాంబులుపడి అనేక మంటలు లేచెను. అనేక ప్రేలుళ్లు గూడ సంభవించెను. పట్టణమునందలి మంటలు 60 మైళ్ల వరకు కనబడెనని తిరిగి వచ్చిన మన వైమానికులు తెలిపిరి. ఈ రెండు దాడుల నుండియు మన విమానము లన్నియు సురక్షితముగా తిరిగివచ్చెను.

శత్రువిమానధ్వంసము

ఫిబ్రవరి 25 తేదీన శత్రువిమానములు విరివిగావచ్చి మనస్థావరములపైదాడిగావించినప్పుడు మనఫైటరులు యెదుర్కొని విజయము గాంచినట్లు కడపటివార్తలవలన తెలియుచున్నది. అప్పుడు జరిగిన యుద్ధములో 8 శత్రుబాంబర్లు, 6 ఫైటర్లు నాశనమైనట్లు యిప్పుడు ధ్రువపడెననియు, బహుశః యింకా 14 శత్రువిమానములు నాశనమైయుండుననియు, మరికొన్ని చెడిపోయెననియు వార్తలలోకలదు.

శత్రుస్థావరాలపై విమానదాడులు

లండన్, ఫిబ్రవరి 28:—

అమెరికా అష్టమ విమానదళమునకు చెందిన గాలికోటవిమానాలు లిబరేటరు విమానాలు శనివారం పగటిపూట బ్రెస్టులేవును బాంబుచేసెను.

ఇమ్మాటికిపైగా ఆర్. ఏ. యఫ్. విమానాలు డంకర్కు, బ్రెస్టులేవులను మాపట్టాయందలి శత్రువిమానాశ్రయమును తీవ్రంగా బాంబుచేసెను.

ఎడతెగకుండా సుమారు 48 గంటలు కడు ఉద్ధృతముతో విమానదాడులు శత్రుప్రదేశముల మీద సాగింపబడెను. ఈ దాడులు బుధవారము రాత్రి విల్‌హెల్మ్ హేవన్ మీద జాడితో ప్రారంభమయ్యెను. గురువారంరాత్రి న్యూరెంబర్గు మీద 8 వేలు 4 వేల పౌండ్ల బాంబులు వేయబడెను. తరువాత సుక్రవారం డంకర్కు, బ్రెస్టు మున్నగు స్థలాలు బాంబువేయబడెను.

నిన్నరాత్రి బ్రిటిషు విమానాలు సముద్రములందు నీటి గనులు నాటి పడ్డ జర్మనీలో లక్ష్యాలపై జెబ్బుతీసెను. ఒక్క విమానం తిరిగి రాలేదు.

స్వీడెనుకు బ్రిటను హెచ్చరిక

స్టాకహోం, ఫిబ్రవరి 28:—

స్వీడెను దేశము చిన్న పడవలను జర్మనీకి అమ్మదమన్నది. ఈ చిన్న బోట్లు జర్మను యుద్ధములో మందు గనుల నూడ్చుటకు ఉపయోగింపగలవు. కనుక వీటి జర్మనులకు అమ్మరాదని బ్రిటిషు ప్రభుత్వము తెలియజేసెను. స్వీడెను ప్రభుత్వము ముందుకు సమాధానము పంపగలదు.

ఆ ర్ష ర సా య న శా ల,
ము ల్కా ల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి విజయ సౌందర్యమును మంచి బలమును కలుగజేయును.
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

కురుపులు, మొటిమలు, వ్రణాలకు అమోఘమయిన యీ ద్రవౌషదాన్ని వాడి చూడండి.
మీ కమిస్టులవద్దను బజారులో దొరకును.
D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

మీ బిడ్డకు లివర్, స్ప్లీన్ (బల్ల) వ్యాధి యున్నచో
పదిరోజుల వైద్యశాస్త్రపు మందులు నిరుపయోగమగు యుండినిచో సమయమందు, యీఔషధం కర మగు లివర్, స్ప్లీను వ్యాధిని జయప్రదముగ నివారణకు తేగల్గినటువంటి ఒక అద్భుతచికిత్స. జమ్మి వెంకటరమణయ్యగారిచే కనిపెట్టబడిన, యీఔషధరాజము గత 30 సంవత్సరములలో, తెలుగింటి వ్యాధిగ్రస్త శిశువులను రక్షించి, భారతదేశ మందంతటనున్న సువిద్ధ వైద్యులచే మెచ్చి బొగడబడినది.
జమ్మిగారి లివర్ క్యూర్ వాడుడు
అన్ని చోట్ల అమ్మబడును.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్
మైలాపూరు, మద్రాసు.
బ్రాంచ్ ఆఫీసు: కుంబకోణం. బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెంగళూరు, విజయవాడ, లాహోర్, విజయనగరం.

అలంపురంతాలూకా నిజాం ఆంధ్రమహాసభ

శ్రీ రంగారెడ్డిగారి అధ్యక్ష ప్రసంగం

కర్నూలు, ఫిబ్రవరి 26:—

శ్రీ ఎస్. రంగారెడ్డిగారి అధ్యక్షతను నిజాం ఆంధ్రమహాసభ (అలంపురం తాలూకా బ్రాంచి) శివ వార్షిక సమావేశం లంగనవాయిలో జరిగింది. తాలూకాలోని అన్ని ప్రాంతాలనుండి ప్రతినిధులు వచ్చారు. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ బి. నరసింహుడుగారు స్వాగతమిచ్చారు. విద్యాకోర్గ్యవసాయము, రహదారులు, నీటిసరఫరా ఆవశ్యకతను దెలిపారు.

అధ్యక్షోపన్యాసము

అధ్యక్షులు శ్రీ సురవరము రంగారెడ్డిగారొసగిన ఉపన్యాసంలో ముఖ్యభాగాలు ఈక్రింద ప్రకటించుచున్నాము.

సోదర సోదరీమణులారా!

ఆంధ్రోద్యమము నిజామాంధ్రుల ఆర్థిక, రాజకీయ విద్యాది విషయములను చర్చించు ఏకైక మహాసంస్థ. క్రమక్రమముగా ఈసంస్థ శాఖోపశాఖలుగా వ్యాపించి అద్భుతప్రచారము గావించి ప్రజలయందు నూతన వికాసమును చైతన్యమును గావించుచున్నది మహాసభయొక్క ఆశయములను నియమములను ప్రజలలో బాగుగా ప్రచారముగావించి ఉద్యమవ్యాప్తికై ఇంకను ఎక్కువ కృషి చేయవలసి యున్నది. పట్టి సంఘములను గ్రామసంఘములను స్థాపించవలయును.

విద్య

విద్యావిషయములో మనరాష్ట్రము సరియైన అభివృద్ధిని కనబరుచుటలేదు. మాతృభాషయందు విద్యనేర్పకపోవుటయే అభివృద్ధివిషయములో చాలా ఆటంకము గలుగుచున్నది. ప్రజానాయకులు యెన్ని పర్యాయములు విన్నవించుకొన్నను ప్రభుత్వమువారు ఈ మనకోర్కెను సఫలీకృతము చేయకుండుట మనకురుచ్చము. ఇకనైనను ప్రభుత్వమువారు మాతృభాషయందు విద్యగరపుటకు ప్రయత్నింతురుగాత. ప్రభుత్వము నేయలేదని మనమూరకుండుటగాదు. విద్యావంతులుచేరి గ్రామప్రజలకు విద్యనేర్పుటకు నూతనపద్ధతులు అవలంబించవలెను. ప్రభుత్వసాయమును పొందుటకు ప్రయత్నించవలెను.

రాయచూరుజిల్లా

మన తాలూకా కర్ణాటక ప్రాంతమగు రాయచూరుజిల్లాలో చేరియుండుటవల్లగూడ ఆంధ్రులఅభివృద్ధికి అనేకాటంకములుగలవు కావున ఈ తాలూకాకు పరిహారము ఆంధ్రప్రాంతమగు మహాబూబునగరంజిల్లాలో చేర్చుట ఆవశ్యకమని అనేక పర్యాయములు విన్నవించుకొన్నాము. దేశాభ్యుదయమునకుభాషాప్రయుక్తరాష్ట్రవిభజన చాలా అవసరము. ప్రభుత్వమువారు త్వరలో మన ఆశయములను నెరవేర్తురుగాక.

స్త్రీలు

ప్రతి మహాసభతోపాటు స్త్రీల సభను గూడా జరుపుచుండుట మన ఆంధ్రోద్యమమందు పరిపాటియై యున్నది. జిల్లా తాలూకా సభలతోపాటు మహిళాసభలను గూడా ఇకముందు జరుపుటకు విద్యావంతులగు స్త్రీలు ప్రయత్నింతురుగాక. స్త్రీలయందు ఎంతవరకు సర్వతోముఖమైన అభివృద్ధి కలుగునో అంతవరకు ఏదేశమునకూడా సుశిక్షితులైన పౌరులను కలిగియుండజాలదు.

రైతులు

ప్రభుత్వమునకు రైతు వెన్నెముకవంటివాడు. ప్రభుత్వాదాయములో ముక్కాలుభాగము రైతులనుండి వసూలగుచున్నది. కావున రైతుల అభివృద్ధికి గాను ప్రతిగ్రామమందును సుశిక్షితులగు ఉపాధ్యాయులుగల పాఠశాలను స్థాపించి బాల బాలికలకు వారి మాతృభాషలో విద్యగరపింపవలయును. సహకారసంఘములను ప్రతి తాలూకాలోను స్థాపించి తక్కువ వడ్డీల కష్టములని చ్చుటకర్పాటు గావించవలయును. వ్యవసాయశాఖవారు మంచి విత్తనములను ఎరువులను సరఫరా చేయవలయును. పైర్ల విషయములో మంచిసలహాలు నివ్వవలెను. ప్రతిగ్రామమునకును కంకరరస్తాలు వేయించవలెను.

పంతెనలు

మనతాలూకాకు ఉత్తరదక్షిణ దిశలందు కృష్ణాతుంగభద్రానదులు ఉన్నవి. వాటిపై పంతెనలు లేనందున చాల కష్టములు కలుగుచున్నవి. తాలూకా ప్రజల అభివృద్ధికి అటంకముగా నున్నది. వీటిపై పంతెనలు వెంటనే నిర్మింపబడవలయును. ప్రతిసంవత్సరము బుట్టలలో దాటుచుండ, ప్రజలు అపాయములపాలగుచున్నారు. పరకుల రవాణాలకు చాలఇబ్బందులు కలుగుచున్నవి. పంతెనల నిర్మాణానంతరము వాటి ఖర్చులు స్వల్పకాలములోనే టోలు గేట్ల ద్వారా భర్తీ పెట్టుకోవచ్చును. రైతులకిప్పుడుండు కష్టములు ఖర్చులుకంటే ఈ సుంకములనిచ్చుట అంతభారముగాదు.

మద్యపాననిషేధము

మితపాన సంఘమును ప్రభుత్వమువారు స్థాపించి త్రాగుడు మాన్పుటకు ప్రయత్నము చేయుచున్నారు. దీనివలన మన ఆశయము నెరవేరుటలేదు. మదరాసు-రాజధానియందు కాంగ్రెసు ప్రభుత్వము అవలంబించియుండిన సంపూర్ణనిషేధమే దీనికి వజ్రాయుధము. మద్యపానము వలని చెడుగులు దానివలని అనివీతులు దారిద్ర్యము విదితమే. వినాశకరమైన ఈ త్రాగుడును పూర్తిగా నిషేధించి దానివలన కలుగు, ఆదాయపులోటును ధనికులపై ఆదాయపు పన్నును విధించి ప్రభుత్వము రాబట్టుకోగలదు.

ఖద్దరు ఉద్యమము

విదేశ వస్త్రములు కట్టుటచేత దేశము హీనస్థితికి వచ్చినది. ప్రతివారు ఖద్దరు వస్త్రమును ధరించి నేతపరిశ్రమలను ప్రోత్సహించి పేద బీదకుటుంబములకు జీవనాధారమునగలుగచేసిన మనడబ్బు మనదేశములోనే నిలిచిపోవును.

కరువు పరిస్థితులు

ఈనాడు బీదలకు తిండికి గింజలు దొరకుట కష్టమైనది. దేశమంతటా ధాన్యము కరువు వ్యాపించియున్నది. నైజాములో కూడా రాయచూరు, గుల్బర్గా, మహాబూబునగరం, నల్లకొండ, కరీంనగరు జిల్లాలలో కరువు ఏర్పడింది. కరువుకుతోడు దొంగవ్యాపారస్తులు కంట్రోలుధరలకు వస్తువులను అమ్మక వాటిని దాచిపెట్టి హెచ్చుధరలకు దొంగమార్కెట్టులో అమ్ముకుంటూయున్నారు. కంట్రోలును ఖచ్చితంగా అమలు పెట్టవలెనని తిండిదొంగలను శిక్షించవలెనని ప్రభుత్వాన్ని కోరవలయును. గ్రామ, పట్టణ, ప్రజా ఆహారకమిటీలు యేర్పరచి బీదలకు సౌకర్యము కలిగించవలెను. ప్రజలకు ప్రతి ధాన్యము కనీసము యెంతకావలసినది లెక్కలు తయారుచేసి గ్రామస్థులతావున నిలువయుండు ధాన్యముపోను ప్రభుత్వమువారు మిగత ధాన్యమును సరఫరా చేయవలెను.

రాజకీయఖైదీల విడుదల

ఆహారసమస్య 40 కోట్ల భారతీయులకు సంబంధించినది. ప్రజలే ప్రజానాయకులే దానిని తీర్చుటకు శక్తిమంతులు. ప్రభుత్వము ప్రజానాయకులను వెంటనే విడుదల గావించి ప్రజాప్రభుత్వమును స్థాపించవలయును. మన నిజాం గవర్నమెంటువారుకూడా రాజకీయ ఖైదీలను విడుదలచేసి భాగ్యతాయత ప్రభుత్వమును వెంటనే స్థాపించవలయును.

తీర్మానాలు

అధ్యక్షోపన్యాసానంతరం సభవారీక్రింది తీర్మానాలు చేశారు. భాషావిషయకమైన కారణాలవల్ల ఇప్పుడు రాయచూరుజిల్లాలో నున్న అలంపురం తాలూకాను మహాబూబునగర్ జిల్లాలో చేర్చవలెను. నిజాం రాజ్యంలోని భూమిశిస్తును బ్రిటిషు ప్రాంతభూములకు పాటివచ్చునట్లుగా తగ్గించవలెను. తాలూకాకంతకు ఒక హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి చాలవందున తాలూకాలోని గ్రామాలన్నిటికి వసతిగ నుండేలాగున వైద్యశాఖ ఏర్పరచవలెను. ప్రాథమిక పాఠశాలలను హెచ్చుగ స్థాపించవలెను. వర్షపాతములు పిచుకాలమునందు తక్కువగల ప్రాంతములలో రహదారుల ఆస్కారం లేకుండుటంవల్ల తుంగభద్రా నదిపైనను కృష్ణానదిపైనను రెండు వంతెనలు కట్టించవలెను. గ్రామాల అభివృద్ధికి కొన్ని విధానాలను ఏర్పరచవలెను. మిత్రమండలి విజయము నాకాంక్షించి.

కార్యవర్గం

ఈసంవత్సరానికి నూతన కార్యవర్గం శ్రీ ఎస్. రంగారెడ్డి (అధ్యక్షులు) శ్రీ బి. నరసింహుడు (ఉపాధ్యక్షులు) శ్రీ ఎస్. వెంకట్రాములరెడ్డి (కార్యదర్శి) శ్రీ బి. రామకృష్ణశర్మ (సంయుక్తకార్యదర్శి) శ్రీయుతులు ఎల్లారెడ్డి, ధర్మారెడ్డి, నారాయణరెడ్డి, రంగారెడ్డి, మల్లికార్జునుడు శాస్త్రి కార్యవర్గసభ్యులు.

(మా విలేఖ.

భీమవరం, ఫి

ది 24-2-43 వ తేదీని సబు
వారి కోర్టులోనికి వచ్చి మేజ
రాజీనామాయిచ్చి, గాంధిమహ
దల విషయమై ప్రయత్నించవలసి
చెప్పిన ఇద్దరు క్షత్రియబాలికలు శ్రీ
గోకరాజు పంకాయమ్మ, వేగేశ్ని సుభ్ర
అను వారలపైని పెట్టబడినకేసు ఈరోజు
సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారైన శ్రీ
వి. శేషగిరిరావు నాయుడుగారిచే విచారణ
కొబడినది. ఫిర్యాది తరఫు సాక్ష్యము
అయినపిదప ముద్దాయిలు యు, తాము జ
సిందిన పని ఒప్పుకొన్నారు.

తీర్పు

అందుపైన తీర్పులో మేజస్ట్రేటుగారు ఈ క్రిందివిధముగా వ్రాసినారు.

"ఈ ఇరువురు యువకులను ప్రభుత్వ పరిపాలన స్తంభింపజేయవలెననే కృత్రిమ ఉద్దేశ్యము మనస్సులో పెట్టుకొని ప్రభుత్వ అధికారులయొక్క పనులకు ఆటంకం కలుగజేసినారు.

ఈలాటి ఘనులను ప్రథమంలోనే, అణచివేయనియడల కార్చిచ్చువలె విజృంభించి వెనుకటి పరిస్థితులు సంభవించవచ్చును. వారు దృఢశరీరముకల్గిన వారైయుండి వారలకు ఒప్పచెప్పే పనులను చేయుటకు తగినవారై యున్నారు. వారికి పనిలేకుండా వృథాగా కూర్చోబెట్టియున్నవారి సోమరితనము చెడుపనులకు దింపవచ్చు. కాబట్టి వీరికి ఘట్టిశిక్ష వేయవలెను. అందువలన ఇద్దరికి చెరి రెండు సంవత్సరములు కఠినశిక్ష విధించడమైనది."

నగరిలో ముగ్గురి అరెస్టు

తిరుపతి, ఫిబ్రవరి 27:—

నగరిలో గడిచిన ఆదివారము శ్రీయుతులు ఎం. కృష్ణమూచారి, కె. ఆర్. నటరాజచెట్టి, టి. ఏ. జయరాములుగార్లను పోలీసువారు అరెస్టుచేసిరి. వీరను తిరుపతి సబ్ జైలులో 10 దినములకు చంద్రగిరి జాయింటు మేజిస్ట్రేటు రిమాండు జేసిరి. వీర్లు గాంధిమహాత్ముని విడుదలజై అందోళన జరిపినందుకు అరెస్టు చేయబడిరని తెలియుచున్నది.

క్రాప కమ్యూనిస్టులకు శిక్షలు

రేపల్లె, ఫిబ్రవరి 26:—

లోగడ స్వాతంత్ర్య దినోత్సవంనాడు క్రాపలో అరెస్టుగాబడిన కమ్యూనిస్టులు 14 మందిని శ్రీ డిప్యూటీ కలెక్టరు శివశంకరం పిళ్లెగారు విచారించి శ్రీ. కంద్రిక లక్ష్మీపతి అవధానులు, కుర్రా వెంకటేశ్వర్లుగార్లను విడుదలచేసినారు. మిగతావారిని సత్ప్రవర్తన కొరకు 1 సం॥ జామీను ఇవ్వమనగా శ్రీ కనుపర్తి రామకోటయ్య, గోగినేని నాగేశ్వర్రావు, జంపాల బాపయ్యగార్లు జామీనుఇచ్చిరి. మిగతావారు జామీను ఇవ్వనందున రేపల్లె మకాంలో నిన్నరాత్రి శ్రీ డిప్యూటీ కలెక్టరుగారు, శ్రీ మేకా వీరరాఘవయ్య, మంత్రివాది వెంకట దుర్గాప్రసాద్ శాస్త్రి, గోగినేని తాతయ్య, కవుతరపు కోట్లింగం, కనకమేడల వెంకట సుబ్బారావు, కొసనసేని వెంకట సుబ్బారావు, మంత్రివాది సీతారామస్వామి, చావలి రామానందరావు, తాడిపత్రి కృష్ణారావుగార్లకు ఒక్కొక్కరికి 6 నెలలు శిక్షలు వేసినారు. వీరందరిని అలిపూరు క్యాంపు జైలుకు తీసుకొని వెళ్లినారు.

భూతాల ఉపద్రవం- ఇండ్లగుమ్మాలకు నామాలు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 26:—

ఈ గ్రామములో రాత్రులందు కొన్ని భూతములు తిరుగుచున్నవనియు, యేయింటిలో ప్రవేశించిన నాయింటిలో ఉపద్రవములు గలుగునని ప్రజలయందు భయము కొందరు కల్పించుచున్నారు. అందువల్ల అన్నియిండ్లు గుమ్మమునద్దనుండు వాకిండ్లకు నామాలు పెట్టియున్నారు. దీనివలన ఆ యుపద్రవము రాదని నమ్ముచున్నారు. (స్వ. వి)

గుడి

ఇచ్చటికి
పాడు గ్రామ
యందు శ్రీ వై.
అతని విరోధు
వార్తలు కచ్చి
యూడుహత్యలు జ
చున్నది. శ్రీవెంకటాచలం ఆ ఫిర్కాగ్రామములందు మంచి పలుకుబడిగలవారు. ప్రతియేన్ని కలందు పొల్గొనుచుండెడివాడు. అతని వయస్సు 45 సంవత్సరములు. మిగిలిన హత్యలను గుర్తించి వివరము లీకను తెలియలేదు. ఇచ్చటి పోలీసు సర్కిలు యిన్స్పెక్టరు తన సిబ్బందితో నీ యుదయము సుడి
నకు పోయియున్నారు. (స్వ. వి.)

ప్రొద్దుటూరులో స్ఫోటకము

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 24:—

ఈ గ్రామమందును, చుట్టుపట్ల గ్రామములందును స్ఫోటకము విశేషముగా నున్నది. ఆరోగ్యశాఖ వారి మునిసిపాలీలో సుమారు 2000 మందికి టీకాలు వేసియున్నారు. వ్యాధిని నిరోధించు మార్గములన్నిటిని ఆరోగ్యశాఖవారు ప్రవేశపెట్టియున్నారు. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ యల్లాజోశ్యుల వెంకటేశ్వర్లుగారు

కాకినాడ, ఫిబ్రవరి 27:—

శ్రీ యల్లాజోశ్యుల వెంకటేశ్వర్లుగారు, లీడరు, కాంగ్రెసువాది, నిన్న రాత్రి స్వర్గస్థులైరి. (స్వ. వి)

బంగారు వెండి ధరలు

నెన్నపురి, మార్చి 1:—		1-0 No.
పవరను 1-కి	(టోకు ధర)	48-12-0
పవరను 1-కి	(చిల్లర ధర)	48-14-0
పెట్లా బంగారు	(తులం)	67 8 0
గోల్డు మూసా తులము 1 కి		67 0-0
సీమవెండి తులము 100-కి	(రేటు)	105-8-0
వెండి తులం 1-కి		1-1 0

మదరాసు ధరలు
వేరుసెనగ

మద్రాసు, మార్చి 1:—

(531 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్ పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	75-8-0	76-4-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి వెల చెప్పు రకం	156 0-6	157-0-0
ఎక్స్ పెల్లర్		160-0-0
కొబ్బరినూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		19-4-9
ఆముదము (మిల్ జిలెవరి) ఎక్సు పెల్లరు పక్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం		185-0-0

చక్కెర

కాన్పూరు	42-1-9	43-11-6

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0
ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లు, లేనుగుచనుగొన మాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పఔషధయోగములు, సకలవైద్యశాస్త్రము తత్వసంగ్రహించి గుణములు అభివర్ణింపబడినవి. గు 5-0-0 మని చూచ్చగు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.

స్త్రీలకు కుసుమవ్యాధి, ఋతుసంబంధమైన జబ్బులు, వంధ్యత్వము, గర్భస్రావము, గర్భాశయసంబంధమయిన వ్యాధులు
సుందరి సంజీవని
(ఏనుగ మార్కు)
వాడినచో అమోఘముగా పనిచేయబడును.
వెల:—సీసా 1-కి రూ. 1, 2 సీసాలు రూ 2-10 లు.
మకరధ్వజ వటి
(బంగారు మిళితమైనది)
ఇంద్రియస్ఖలనము, స్వప్నస్ఖలనము, పుంస్త్వహీనత, వరముల బలహీనతకు శ్రేష్ఠమయినదిగా నిరూపింపబడినది.
వెల:—30 మాత్రల సీసా ఒకటికి రూ. 3.
మా చేతిలో మరణ JNJHA PHARMACY
ఉంఝా ఫార్మసి
గాంధీరోడ్, అహమ్మదాబాదు, బొంబాయి 2, పూనా సిటీ, ఉంఝా.
ఏజంట్లు:— వెంకటేశ అండ్ కో., ట్రంక్ రోడ్, నెల్లూరు.
షరా:— అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. కోరువారికి ధరల జాబితా ఉచితము.

లండన్ పాఠశాలలు కొరకు పరిక్షలు ధ్యాయులకు చేయబడెను తయారుచేసెను.
జిల్లా విద్య చంద్రరావు పారంభోపన్యాసము ఈ ఉపన్యాసము ఇన్ స్పెక్టరు కూడా ఇందు కలెక్టరుగారు పరిక్షయందు శ్రద్ధవహించ

లైఫ్ అమ్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871.)
భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.
గత 71 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది
హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.
నరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

స్త్రీల కానందము, హాయి, ఆరోగ్యమునిచ్చు దివ్యౌషధము.
శ్రీ సుధ, స్త్రీలసమస్త గర్భాశయవ్యాధులకు

60 మాత్రలు రు 3—0—0 లు.
డాక్టరు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి

పోట్లకు, నొప్పులకు
ఇంతకంటె మంచి మందు లేదు

లిటిల్స్
ఓరియంటల్
వాడినంతనే బా

... మించి
నిజంగా మీకు దీపం అవసరమైతేనే తప్ప
లాంతరు వెలిగించకండి
బర్మా - షెల్

సామాన్య రుగ్మతలు నెం. 2



దిగజారిన బలహీనస్థితి

ఇవి కారణములై
యుండవచ్చును

క్షయరోగము, లేక దీర్ఘవ్యాధి వీటినుంచి విముక్తిపొంది కోలుకొంటూవున్న సమయములలోను, మెదడునకు అధికశ్రమ, గర్భము ధరించియున్నపుడు, ప్రసవానంతరము—యీ సమయములన్నింటిలోను శరీరానికి సాధారణముకన్న యెక్కువ అదనపు పోషణ కావలసివుంటుంది తీవ్రమైన అజీర్ణము, లేక శరీరము అంట పట్టించుకోలేని స్థితిలో—అతి నున్నితమైనవున్న జీర్ణకోశానికి శ్రమలభించని పద్ధతిలో.—సూక్ష్మ స్వరూపంలో దేహానికి సిద్ధాహారం కావలసివుంటుంది.

చికిత్స: సూక్ష్మాహారంలో కావలసిన ఆ అదనపు ఆహారాన్ని అలా సమకూరుస్తుంది. జీర్ణశక్తిని యెక్కువచేసి తిన్నది బట్టిలాగున చేస్తుంది: రక్తోత్పత్తిని ప్రోత్సహిస్తుంది: నిస్సత్తువ తొలగిస్తుంది. సుఖకరమైన నిద్రను కలిగిస్తుంది. అంతేకాదు దీని గుణము త్వరలోనే కనబడుతుంది.

వింకోలాలో 100-3 30 చందు మత్తులేనిఆల్కహాలు, ఇనుము, కోలాకాయల సారము, సర్సపారిల్లా, కొద్దిపాటి కారము, మాంగనము మొదలైన ఖనిజలవణ, ఆహ్లాదకరమైన రుచి.

స్టాండర్ మాక్స్ పర్సన్ లిమిటెడ్ కలకత్తా

బాసుహైకోర్టు:

వీరాల కాంగ్రెసువాది అప్పీలులో శిక్ష రద్దు

(స్వా॥ హార్వేలో)

చెన్నపురి, ఫిబ్రవరి 27:—

వీరాల కాంగ్రెసువాదులు, వైశ్యులైన శ్రీ నేరెళ్ల సత్యనారాయణగారి అప్పీలులో న్యాయమూర్తి శిక్షను రద్దుచేస్తూ తీర్పు చెప్పిరి.

కేసు వివరాలు

శ్రీ సత్యనారాయణగారు 12-8-42 తేదీన వీరాలనగరంలో బయలుదేరిన జనసమూహంలోచేరి స్టేషను పోయి తంతి తీగలు తెంపిరని భా. ర. సి. క్రింద ఆరోపణ. ఒంగోలు సబ్‌డివిజన్ మేజస్ట్రేటుముద్దాయి తంతితీగెలు తెంపిరని బుజువుగాలేదంటూ కొట్టు మాయమన్న నేరానికి క్రి. శా. అమెండుమెంటు ఆక్టు క్రింద 6 మాసాలు కఠినశిక్ష విధించారు. అప్పీలుపై గుంటూరు జిల్లా సెషన్సు జడ్జి శిక్షను ఖాయంచేశారు. దానిపై హైకోర్టుకు ముద్దాయి రివిజను పిటిషను చెయ్యగా న్యాయమూర్తి దానికి అనుమతించారు.

రా. బ. వి. టి. రంగస్వామి అయ్యంగారు పిటిషనర్ తరఫున వాదించారు.

హైకోర్టువారి తీర్పు

న్యాయమూర్తి తీర్పులో ఇట్లు చెప్పిరి. ముద్దాయిపై తొలుత శిక్షింపబడిన నేరము చార్జిషీటులో ఉదహరింపలేదు. క్రిమినల్ లా అమెండుమెంటు యాక్టు 7 (1) సెక్షను క్రింద పోలీసుఆఫీసరు వ్రాతపూర్వకముగనే రాబోవు నేరము ఆరోపించి శిక్షించుట, శాసనసభవారు సదరు చట్టమున కేర్పరచిన రక్షణల లెక్కజేయనట్లగును. అందువల్ల క్రిందికోర్టువారు శిక్ష విధించుటతప్పు.

మదరాసు కౌన్సిలు

మద్రాసు, ఫిబ్రవరి 27:—శ్రీ పెద్దిరాజుగారు దివంగతులగుటచే, మదరాసు కౌన్సిలువందు ఖాళీయైన స్థానమునకు ఇప్పుడు ఎన్నికలు జరుపబడవని మదరాసు ప్రభుత్వమువారు ప్రకటించిరి.

నిర్బంధింపబడినవారిని విడుదలచేయుట

తెనాలి, ఫిబ్రవరి 28:—

తెనాలి తాలూకా తూములూరు గ్రామములో నిన్నటి రోజున తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అనుతు సుబ్బారెడ్డిగారిని తెనాలి పోలీసువారు అరెస్టుగావించి తీసికొని వచ్చుచుండగా గ్రామములోని వారు కొందరు పోలీసువారిని అడ్డగించి సదరు సుబ్బారెడ్డిగారిని తీసికొనిపోయిరి. శ్రీ సుబ్బారెడ్డిగారు లోగడ తెనాలి రైల్వే కేసులో ప్రధాన ముద్దాయిగా చేర్చబడిన నాటి నుండియు నేటివరకు కనుపించకుండావుండిరి.

పోలీసువారు విషయము అధికారులకు రిపోర్టుజేసిరి. తెనాలినుండి డిప్యూటీసూపరింటెండెంటు జె. జయరామ్ నాయుడు సర్కిల్ ఇనస్పెక్టరు ఎస్. రామచంద్రరావు, ప్రొబేషనరీ సబ్ ఇనస్పెక్టరు జి. వి. సుబ్బారావుగార్లు మిల్టరీ రిజర్వు పార్టులతో సదరు తూములూరు వెళ్ళి ఈవిధమున పోలీసువారిని అడ్డగించిన వారికై వెతకిరి. ముందుగ నేసదరు గ్రామములోనివారు కొందరు తమ భార్యాబిడ్డలతో సహా తమ తమ గృహములను వదలి పారిపోయిరి. రిజర్వు దళమువారు ముఖ్యుల గృహములలో ప్రవేశించి సోదా గావించిరి.

ఆహారపదార్థాలధరలు

మదరాసు కలక్టరు ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 28:—

మదరాసు కలెక్టరుగారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఈనెల 26వ తేదీని మదరాసులో వివిధ పదార్థముల ధరల సలహాసంఘమువారి సభ జరిగింది. వారీరీతిగా ధరలను నిర్ణయించిరి. నెల్లూరు బియ్యం మదరాసులో దొరకటం లేదు.

లెజవాడ పచ్చిబియ్యం	ఒక రూ॥	2¾ పడి
ఉప్పుడు బియ్యం	,,	2¾ ,,
రాగులు	,,	4¼ ,,
కందిపప్పు	,,	2⅛ ,,
పెసలు—లేవు		—
శనగలు	,,	2⅛ ,,
ఉప్పు	ఒక పడి	0-1-8
నువ్వులనూనె	1 వీశ	1-1 6
వేరుశనగనూనె	,,	1-0-0
చక్కెర	,,	0-10-2
మెరపకాయలు	,,	1-3-6
నిప్పుపెట్టెలు	2 పెట్టెలు	0-0-9
తెల్లకిరసనాయలు	1 బుడ్డి	0-3-4
కొత్త చింతపండు	1 వీశ	0-9-3
నాటుదోవతి 3 గజములు		
40 నంబర్	1-3	1-1-0
60 నంబర్ చీర 1		4-4-0
కట్టెజ పగలగొట్టబడనివి 1	నుండు	0-7-6
,, పగలగొట్టబడినవి	,,	0-8-0

అమెరికను నౌకాదళ సంసిద్ధత

జపానుపై బాంబులు వేయబడును

అడ్మిరలు నిమిత్జ్ ప్రకటన

వాషింగటను, ఫిబ్రవరి 28:—

పసిఫిక్కు మహాసముద్రంలోని అమెరికను నౌకాదళాధిపతియగు అడ్మిరలు నిమిత్జ్‌గారు నేడిట్లు రేడియోలో చెప్పిరి.—

అమెరికను యుద్ధనావలు తగినట్టి సముద్రప్రాంతాలకు వచ్చి అనాటినుండి విమానాలను ఆ నావలవద్దనుండి పంపించి జపానులోని ఫ్యాక్టరీలుగల పట్టణములపై బాంబులు వేయించుటకు సిద్ధముగానున్నవి. పసిఫిక్కు మహాసముద్ర యుద్ధరంగంలో అమెరికను యుద్ధనావలు ఎటు వీలైతే అటు శత్రువును కొట్టుటకు వీలుగా వ్యూహం తయారు చేసికొని తయారుగాఉంది.

జపానునావల విధ్వంసము

సాలమను దీవులవద్ద ఒక జపాను రవాణా నావమీదను చిన్న యుద్ధనావమీదను అమెరికను విమానాలు బాంబులు వేసెను. పెద్ద మంటలు లేచి అవి తేలుచుండెను.

బూనావద్ద జపాను సైనిక నష్టం

ఫిబ్రవరి నెలలో బూనావద్ద 660 మంది జపాను సైనికులు హతులైరి. 78 మంది ఖైదీలుగా పట్టుకోబడిరి.

న్యూజార్జియా వైపు విమానదాడి

న్యూ జార్జియా దీవిలోని ముండాలోని జపాను విమానాశ్రయంమీద శనివారం సాయంకాలం అమెరికను విమానాలు బాంబులు వేసెను. మూడుమంటలు పైకిలేచెను.

రెండు అమెరికను విమానాలు తిరిగి రాలేదు.

ఆస్ట్రేలియాకు ఉత్తరంగా జపానుసేనలు చేర్పబడుచున్నవి

లండను, ఫిబ్రవరి 28:—

ఆస్ట్రేలియాకు ఉత్తరంగా ఉన్న ప్రాంతాలలో జపానువారు క్రొత్తసేనలు తీసికొనివచ్చి చేర్చుచున్నారు అని పసిఫిక్కు వైరృతిప్రాంతంలోని మిత్రమండలి యొక్క ప్రధాన సైనికకార్యాలయమువారు ప్రకటించుచున్నారు.

మాంచెస్టరు, ఫిబ్రవరి 28:—

బ్రిటిషు ఉపప్రధాని ఆట్లీగారిట్లుపన్యసించిరి:—

"జర్మను ప్రజలను నాశనము చేయవలెనను సంకల్పము మాకు లేదు. కాని జర్మనులు తాము క్రమించిన దేశములలో బుద్ధిపూర్వకముగా పోలాండు దేశీయులను యూదులను బలియిచ్చుచున్నారు. అందుకు తగిన ఫలితము వారనుభవింపకతప్పదు."

ఉద్యోగుల మార్పులు

రావుసాహేబు పి. వి. సుబ్బరావుగారు రివెన్యూబోర్డు అడిషనలు జాయింటు కార్యదర్శి, సివిలుసప్లయీసు అడిషనలు డిప్యూటీ కమిషనరుగ నియమింపబడిరి.

జె. ఎస్. సాండర్సుగారు, కమర్షియల్ టాక్సు ఆఫీసరు మదరాసు సివిలుసప్లయీసు కమిషనరు కార్యదర్శిగ నియమింపబడిరి.

సి. ఆర్. చార్సిలీగారు, పోలీసు డిప్టీ ఇనస్పెక్టరుజనరలు, 2 నెలలు సెలవొసంగబడిరి.

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కర్దరులైనను వెల రూ. 2-0-0. ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-6-0 పంపిన కాపీని అన్ రిజిస్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడవు.

వలయువారు:

ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

కుష్టు, బొల్లి వగైరా

కీహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. స్థాటలాను ఉచితము. జి. సి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్‌ప్లనేడ్, పాంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాకం.

దక్షిణ యిండియాలో అన్ని ముఖ్య పట్టణములలోను బొంబాయిలో అన్ని ముఖ్యమైనచోట్లను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొంది చందా వేయబడి యిన్యూ చేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (28-2-43) రు. 27,07,670
రిజర్వు ఫండు (28-2-43) రు. 27,71,400
మొత్తం రాబడులు రు. 6 కోట్లకు పైగా

అన్నివిధములయిన బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములకు బ్యాంకు తాలూకు యే ఆఫీసుకైనను వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

సులభమార్గము
దగ్గు, ఆయాసము
నివారించుకొనుటకు
కాశ్మీర్ ఒకటే

అన్నిచోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

గుట్టుమార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైన

అరుదైన అరేబియాదేశపు రహస్యం. సత్యం, తత్వజ్ఞానంతో నిబిడీకృతమైంది. ఒక్కమోతాదుతో మీకు దాని శక్తిసామర్థ్యాలు తెలుస్తవి. దీనిని వాడి లాభం పొందండి. ప్రతిచోట దొరకును. అహ్మదాంజన్ డిపో, 35 నరసింహరాజగోడ్డు, చెన్నపురి సిటి.



Printed and Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.